శుభాకాంక్షలు
పాఠకులు, ప్రకటనకర్తలు,
ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు
వినాయక చవితి శుభాకాంక్షలు.
- దీవకొండ దామోదర్‌రావు,
సీఎండీ, తెలంగాణ పబ్లికేషన్స్

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

వినాయక చవితి శుభాకాంక్షలు

NAMASTE TELANGANA



**గమనిక**
రేపటి ఆదివారం అనుబంధం బతుకమ్మ బదులుగా వినాయక వ్రతకల్పం నేటి సంచికతో ఉచితంగా అందుకోండి

**: సెలవు :**
వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం (07-9-2024) మా కార్యాలయానికి సెలవు. కావున 8వ తేదీ ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం (09-9-2024). -ఎడిటర్

శనివారం SATURDAY 7.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 + 36 పేజీల వినాయక వ్రతకల్పం Pages: 12+4 + 36 pages Vinayaka Vratha kalpam | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 94 ‖ వెల (Price) రూ.6.50 | వినాయక చవితి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

శనివారం, సూర్యోదయం: 6-03, సూర్యాస్తమయం: 6-25. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: చవితి సాయంత్రం 5-38 వరకు. నక్షత్రం: చిత్త పగలు 12-34 వరకు, తదుపరి స్వాతి. వర్జ్యం: సాయంత్రం 6-52 నుంచి రాత్రి 8-40 వరకు. రాహుకాలం: ఉదయం 9-08 నుంచి ఉదయం 10-41 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-04 నుంచి ఉదయం 7-42 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-35 నుంచి మర్నాడు ఉదయం 7-25 వరకు.



## ఉద్యమనేత 'జిట్టా' కన్నుమూత

అనారోగ్యంతో బీఆర్ఎస్ నేత బాలకృష్ణారెడ్డి మృతి
కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌కు చికిత్స › 7
భువనగిరిలో అంత్యక్రియలు
జిట్టా మృతికి కేసీఆర్ దిగ్భ్రాంతి
పలువురు ప్రముఖుల నివాళి



## మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ నూతన చీఫ్ › 7

ప్రకటించిన కేసీ వేణుగోపాల్
సస్పెన్స్‌కు అధిష్ఠానం తెర
మహేశ్‌కు సీఎం రేవంత్ అండ!

# మాఫీ కాని రుణం.. పోయింది రైతన్న ప్రాణం



రుణమాఫీ కాకపోవడంతో మనస్తాపం చెంది మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకున్న సిద్దిపేట జిల్లా చిట్టాపూర్ రైతు సురేందర్‌రెడ్డి మృతదేహానికి గాంధీ దవాఖాన మార్చురీ వద్ద శుక్రవారం నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు (ఇన్‌సెట్‌లో) సురేందర్‌రెడ్డి

### మేడ్చల్ వ్యవసాయ కార్యాలయంలోనే ఆత్మహత్య
### ఇనుప మెట్లకు ఉరేసుకొన్న రైతు సురేందర్‌రెడ్డి
### రుణమాఫీ కానందునే ఆత్మహత్య అని సూసైడ్ నోట్
### సురేందర్‌రెడ్డి ఆత్మహత్య కలచివేసింది: కేటీఆర్

**'నా చావుకు కారణం క్రాప్‌లోన్. చిట్టాపూర్ బ్యాంకులో రుణమాఫీ కాలేదని ఆత్మహత్య' అని సూసైడ్ నోట్ రాసి ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. అదీ ప్రభుత్వ కార్యాలయంలోనే తనువు చాలించాడు. రైతు రుణ మాఫీపై కాంగ్రెస్ సర్కారు తీసుకొచ్చిన అసంబద్ధ నిబంధనే ఆ రైతు ఉసురు తీసింది. పదేండ్ల కిందటి కాంగ్రెస్ సర్కారు హయాంలో సాగు నీరు లేక పంటలు సాగుకాక ఉపాధి బాటపట్టిన ఆ రైతు.. నేడు అదే కాంగ్రెస్ పాలనలో పంట రుణం మాఫీ కాలేదని ఆత్మహత్య చేసుకున్నాడు. మేడ్చల్ మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటనలో సిద్దిపేట జిల్లాకు చెందిన రైతు సురేందర్‌రెడ్డి తనువు చాలించాడు.**

మేడ్చల్/దుబ్బాక, సెప్టెంబర్ 6: కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ మోసానికి మరో అన్నదాత అసువులు బాసాడు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ వ్యవసాయ కార్యాలయంలో జరిగిన ఈ విషాద ఘటన శుక్రవారం వెలుగుచూసింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్‌పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన సోలిపేట సురేందర్‌రెడ్డి (52) బలవన్మరణంతో మేడ్చల్‌తో పాటు ఆయన సొంత గ్రామంలోనూ › 2వ పేజీలో

**అప్పులబాధతో రైతన్న బలవన్మరణం**

**వరదలో ఇల్లు మునిగిందని కానిస్టేబుల్ ఆత్మహత్య**

**ఆన్‌లైన్ ట్రేడింగ్‌కు మరో విద్యార్థి బలి**

## మాఫీ.. మాయ! లక్షల పేర్లు గల్లంతు

- ఎవరి వద్దా స్పష్టత లేక అన్నదాతల అగచాట్లు
- డాటా ప్రభుత్వానికి పంపామంటున్న బ్యాంకులు
- వ్యవసాయశాఖ సర్వేలోనూ కనిపించని పేర్లు
- 31 సాంకేతిక సమస్యలు గుర్తించిన అధికారులు
- కానీ, రేషన్‌కార్డు సమస్యపైనే సాగుతున్న సర్వే
- మరి ఇతర సమస్యలను గుర్తించేదెప్పుడు?



### మంత్రికి చెప్పినా గాలే! › 2

2018లో అప్పతీసుకున్నం. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకుంట వస్తన్నం. ఇప్పుడు మాఫీ గాలే. బ్యాంకుకు వెళ్లి అడిగితే లిస్టు పంపినమన్రు. అగ్రికల్చర్ ఆఫీసుకు పోయి అడిగితే.. మమ్మల్ని ఏం జేయమంటవు? నీ ఆధార్ కొడితే నో డాటా ఫౌండ్ అని సూపెడుతున్నది. ఇంకోసారి మా దగ్గరకి రాకండి అని సెప్పతున్రు. ఈ విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి రుణమాఫీ కాని జాబితా ఇచ్చిన. సూత్తం సేత్తం అని అన్నరు కాని మాఫీ అయితే కాలేదు.

- గడ్డం ప్రవీణ్‌రెడ్డి, రైతు, రేగొండ, అక్కన్నపేట మండలం

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 | 99 | 175 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 121 | 200 |

Conditions Apply.
Issued in the interest of consumers

## బడిపిల్లల పట్టుదల.. తలవంచిన సర్కార్

- తొలగించిన గురుకుల గెస్ట్ ఫ్యాకల్టీ తిరిగి విధుల్లోకి
- ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ వర్షిణి ఆదేశాలు
- 'నమస్తే తెలంగాణ'కు ఉద్యోగుల ప్రత్యేక కృతజ్ఞతలు
- కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయానికి విద్యార్థులు బలి
- సర్కారుపై జగదీశ్‌రెడ్డి, కొప్పుల, ఆర్‌ఎస్పీ ఆగ్రహం
- రోడ్డున ఫ్యాకల్టీకి బీఆర్ఎస్ నేతల అండ
- హరీశ్‌రావుతో లేఖతో దిగొచ్చిన కాంగ్రెస్ సర్కార్

నమస్తే ఎఫెక్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): ఎస్సీ గురుకుల సొసైటీలోని పార్ట్ టైం ఉద్యోగుల తొలగింపుపై ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం తలొగ్గింది. రాత్రికిరాత్రే విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ సెక్రటరీ అలగు వర్షిణి అన్ని గురుకులాల ప్రిన్సిపాల్స్, జోనల్ ఆఫీసర్లకు మౌఖిక ఆదేశాలు జారీచేశారు. ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలోని › 6వ పేజీలో

## కేసీఆర్ ఆనవాళ్లను తుడిచేసే కుట్ర

- గురుకులాల నిర్వీర్యం అందులో భాగమే
- అధికారులను ప్రోత్సహిస్తున్న సర్కార్
- సీవోఈలను భ్రష్టు పట్టిస్తుండటమే నిదర్శనం
- బడుగులను విద్యకు దూరం చేసే పన్నాగం
- ఇంటర్నేషనల్ స్కూళ్లు కాదు.. ఉన్న గురుకులాలను ఆ స్థాయికి తీసుకెళ్లండి › 6
- 'నమస్తే' ఇంటర్వ్యూలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



## ధాన్యం స్కాంపై పెద్ది పిటిషన్

### రాష్ట్ర సర్కారుకు హైకోర్టు నోటీసు



**పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం** › 3




